


# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

కోస్గి, మద్దూరు కౌంటింగ్ కేంద్రాలను పరిశీలన

కలెక్టర్ సిక్తా పట్నాయక్

2

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 13 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08








# లెక్కింపునకు రెడీ

## ప్రతి వార్డుకు ఒక టేబుల్ .. సకలం సన్నద్ధం: కలెక్టర్ చంద్ర శేఖర్




**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నల్గొండ జిల్లాలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, ఇతర మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లో ఏర్పాటుచేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని , నాగార్జునసాగర్ రోడ్ లో శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ సమీపంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ..మిగతా 2లో

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయుక్తం

## క్రీడల్లో నైపుణ్యత వెలికితీతకు సీఎం కప్

జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** గ్రామీణ స్థాయిలో దాగివున్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల (బాలికలు)లో చేపట్టిన జిల్లా స్థాయి పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ..మిగతా 2లో

# సజావుగా కౌంటింగ్ ప్రక్రియ

ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎన్నికల నిబంధనలకు లోబడే ఓట్ల లెక్కింపు

3 రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితాలు ఒక్కో రౌండ్‌లో 8 వార్డుల లెక్కింపు

అత్యంత పకడ్బందీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో నిర్వహించనున్న రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ నైస్ పాఠశాలలో ..మిగతా 2లో

## లెక్కింపునకు రెడీ




**మొదటి పేజీ తరువాయి...**

గోదాంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు, మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డులో మిర్యాలగూడ, నందికొండ, హాలియా మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు, నల్గొండ సమీపంలో ఉన్న నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో దేవరకొండ, చండూరు చిట్యాల మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపడుతున్నట్లు చెప్పారు.

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రతి వార్డుకు ఒక కౌంటింగ్ టేబుల్ ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్లో బ్యారి కేడింగ్ ఇతర అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓట్ల లెక్కింపు నిర్వహించే సిబ్బందికి శిక్షణను పూర్తి చేయడం జరిగిందని ,ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ అసిస్టెంట్, ఇద్దరు సూపర్వైజర్లు ఉంటారని,ఆర్ ఓ లు ఉంటారని,ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కించిన తర్వాత,రెగ్యులర్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఎక్కువ వార్డులు ఉన్నచోట పోలింగ్ కేంద్రాలను బట్టి రౌండ్స్ లెక్కించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. 13న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించడం జరగదని, ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయుక్తం





**మొదటి పేజీ తరువాయి...**

స్థాయిలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం సి. ఎం. కప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలని, క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా కౌంటింగ్ ప్రక్రియ

**మొదటి పేజీ తరువాయి...**



ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించారు. ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని, వార్డు వారీగా ఓట్ల లెక్కింపు క్రమబద్ధంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకల్లా సిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు హాజరు కావాలని ఆదేశించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అనంతరం పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరవాలని తెలిపారు. ప్రతి 25 ఓట్లను ఒక కట్టగా తయారు చేసి, లెక్కించాలన్నారు.

చెల్లిన ఓట్లను మాత్రమే సంబంధిత అభ్యర్థి గుర్తు ఉన్న బాక్సుల్లో వేయాలని సూచించారు. చెల్లని ఓట్లను గుర్తించి ప్రకటించే పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. మొత్తం కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి, పారదర్శకంగా సాగాలని ఆదేశించారు.

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 8 టేబుళ్లు ఏర్పాటు చేసి, ప్రతి టేబుల్‌కు ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది కౌంటింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఒక్కో రౌండ్‌లో 8 వార్డుల చొప్పున లెక్కింపు జరిపి, మొత్తం 3 రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు.

కల్వకుర్తిలో 8 టేబుళ్లు ఏర్పాటు చేసి 24 మంది అధికారులు, కొల్లాపూర్‌లో 7 టేబుళ్లు ఏర్పాటు చేసి 21 మంది అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మొత్తం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరుగుతుందని పేర్కొన్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, మూడంచెల భద్రత కల్పించడం, స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూములను కూడా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించినట్లు చెప్పారు.

అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఏవైనా అభ్యంతరాలు లేదా సందేహాలు తలెత్తిన పక్షంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఓట్ల లెక్కింపును ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తబిత రాణి తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

### కోస్గి, మద్దూరు కౌంటింగ్ కేంద్రాలను పరిశీలన

### కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా చేపట్టాలని లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.గురువారం ఆమె జిల్లాలోని కోస్గి పట్టణంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. బుధవారం పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు ఏ సమయానికి వచ్చాయని, ఎప్పుడు స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చారని, బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే భద్ర పరచారు కదా అని అడిగి తెలుసుకున్నారు. అందరి సమక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారమే బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు మున్సిపల్ కమిషనర్ నాగరాజు కలెక్టర్ కు తెలిపారు. ఆ తర్వాత

కళాశాలలోనే మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ, విధి విధానాలపై ఆర్వోలు, ఏ ఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. కౌటింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆద్యాంతం పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఓట్లను లెక్కించే సమయంలో పార్టీ అభ్యర్థులు, ఏజెంట్లకు స్పష్టంగా చూపించి, చెల్లు బాటు అయ్యే ఓట్లను,చెల్లు బాటు కానీ ఓట్లను చాలా జాగ్రత్తగా



పరిశీలించాలన్నారు. రిటర్నింగ్ అధికారి ఒకసారి ఏదైనా ఓటును ఇన్ వ్యాలిడ్ గా పరిగణించి నిర్ధారిస్తే .. మళ్ళీ ఆ ఓటును పరిగణలోకి తీసుకోకూడదని చెప్పారు.అభ్యర్థులు ఏదైనా కారణాలతో లిఖితపూర్వకమైన నోటీసు ఇస్తేనే రీ కౌంటింగ్ పై నిర్ణయం తీసుకోవాలని దీనిపై తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారి దేనని ఆమె తెల్పి చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో వార్డుల వారీగా అభ్యర్థి తరఫున ఒక ఏజెంటుకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఆమె కౌంటింగ్ హాల్ లో టేబుళ్ళ వారీగా రిటర్నింగ్ అధికారి సమక్షంలో శు క్రవారం నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ రిహార్సల్స్ చేయించారు.శుక్రవారం ఉదయం 6 గంటలకు అధికారులందరూ రిపోర్ట్ చేయాలని,7 గంటలకు పార్టీల ఏజెంట్లకు గుర్తింపు కార్డులు జారీ చేసి సరిగ్గా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమంలో కోస్గి మున్సిపల్ ఎన్నికల స్పెషల్ అధికారి,డిఆర్డిఓ మొగులప్ప,తహసిల్దార్ బక్క శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మద్దూరు మున్సిపాలిటీ కౌంటింగ్ కేంద్రం సందర్శన**

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం మద్దూరు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టే జూనియర్ కళాశాల (రేనివట్ల రోడ్) లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడా మొత్తం 8 టేబుల్ లకు గాను ఒక గదిలో 6 మరో గదిలో రెండు టేబుళ్ళ ను ఏర్పాటు చేయగా అన్ని ఒకే గదిలో ఏర్పాటు చేయాల్సి ఉండేదని కలెక్టర్ అన్నారు.అయితే కళాశాలలో అంత పెద్ద గది లేదని, అందుకే రెండు గదుల్లో ఏర్పాటు చేసినట్లు స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. రెండు గదుల్లో ఏర్పాటు చేసిన 8 టేబుల్స్ ను, ఒక్కో టేబుల్ పై రెండేసి రౌండ్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టేందుకు అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. పక్కనే ఉన్న స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎవ్వరికి సెల్ ఫోన్ అనుమతి లేదని కేంద్రం బయటే సెల్ ఫోన్లను డిపాజిట్ చేసి కేంద్రాల్లోకి అనుమతించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు దూర ప్రాంతం నుంచి వచ్చేవారు ఎవరైనా ఉంటే వారికి స్థానికంగానే రాత్రి బస ఏర్పాట్లు చేయించాలని, కోస్గి లో దూర ప్రాంతాలకు చెందిన అధికారులకు అక్కడే రాత్రి బస ఏర్పాట్లు చేస్తున్నారని, మద్దూరు లోనూ అదే విధంగా ఏర్పాటు చేయాలనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మున్సిపాల్టీ కమిషనర్ శ్రీకాంత్, మున్సిపల్ మేనేజర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దీవిపై దివ్యదర్శనం

## మోతెగడ్డ వీరభద్ర క్షేత్రం

## ప్రకృతి సౌందర్యం మధ్య పరమేశ్వరుని అంశావతారం

## గిరిజనుల అల్లుడిగా పూజలందుకుంటున్న స్వామి

## భద్రకాళీ కల్యాణంతో ప్రత్యేకత సంతరించుకున్న శైవక్షేత్రం



**భద్రాద్రి కొత్తగూడెం , అక్షిత ప్రతినిధి:** పరవళ్లు తొక్కే గోదావరి నది మధ్యలో ద్వీపంలా కనిపించే మోతెగడ్డపై వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచుతోంది. సాధారణంగా శైవక్షేత్రాలు కొండలపై, గుట్టలపై దర్శనమిస్తుంటే, గోదావరి నది ఒడిలో ఈ దీవిపై వెలసిన ఈ ఆలయం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ ప్రాచీన దేవాలయం 13వ శతాబ్దంలో గిరిజనులే నిర్మించుకున్నట్లు స్థలపురాణాలు చెబుతుంది. పరమేశ్వరుని అంశావతారమైన వీరభద్రుడు ఇక్కడ గిరిజనుల ఆరాధ్యదైవంగా, "అల్లుడు"గా పూజలందుకోవడం విశేషం.

### గిరిజన భద్రకాళితో వీరభద్రుడి వివాహం ? విశేష స్థలపురాణం

స్థానిక గిరిజనుల కథనం ప్రకారం, వీరభద్రుడు గిరిజన యువతి భద్రకాళిని ప్రేమించి, వారి కులపెద్దలను ఒప్పించి వివాహం చేసుకున్నాడని విశ్వసిస్తారు. అందుకే స్వామిని తమ అల్లుడిగా భావించి ప్రత్యేక గౌరవంతో పూజిస్తుంటారు. వారి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించిన దేవుడిగా ఆయనను భావిస్తారు.మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. గిరిజన సంప్రదాయం ప్రకారం తాళిబొట్టు, కానుకలు సమర్పించి, అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో స్వామి,అమ్మవార్ల కళ్యాణం వైభవంగా జరుపుతారు.

### మహాశివరాత్రి జాతర ? భక్తుల విశ్వాసాల పర్వం

మహాశివరాత్రి వేళ మోతెగడ్డలో భారీ జాతర జరుగుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు.సంతానలేమితో బాధపడుతున్న మహిళలు గోదావరిలో పుణ్యస్నానం చేసి, తడిబట్టలతో ఆలయ ప్రదక్షిణలు చేస్తూ సాష్టాంగ నమస్కారాలు చేస్తారు. స్వామి అనుగ్రహంతో సంతానం కలుగుతుందనే గాఢ విశ్వాసంతో పొర్లుదండాలు వేస్తారు. పిల్లలకు పుట్టువెంట్రుకలు తీయించడం, అన్నప్రాసన కార్యక్రమాలు ఇక్కడే నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.రాత్రివేళ గోదావరి ఇసుకతిన్నెల్లో జరిగే ఎదుర్కోలు ఉత్సవం భక్తులను మంత్రముగ్ధులను చేస్తుంది.


### ఆరు నెలలే దర్శనం ? గోదావరి మధ్య అపూర్వ దీవి

గోదావరి మధ్యలో ఉన్న ఈ ఎత్తైన దీవి ఎంతటి వరదలొచ్చినా మునగదని స్థానికులు చెబుతారు. అయితే జూలై నుంచి నవంబర్ వరకు గోదావరి ఉధృత ప్రవాహం కారణంగా ఆలయానికి రాకపోకలు నిలిచిపోతాయి. నవంబర్ తర్వాత పూజాదికాలు ప్రారంభమవుతాయి. సంధ్యాసమయంలో గోదావరి జలాలపై సూర్యకిరణాలు ప్రతిబింబించే దృశ్యం అపూర్వంగా కనిపిస్తుంది.

### ఇలా చేరుకోవాలి

భద్రాచలం పట్టణం నుంచి పర్ణశాల , దుమ్ముగూడెం వెళ్లే దారిలో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా చెన్నంపేట గ్రామం వద్ద గోదావరి తీరానికి చేరుకుని, అక్కడి నుంచి గోదావరిలో నీళ్ల తక్కువగా ఉండడంతో ఇసుక లో నడుచుకుంటూ మోతెగడ్డకు వెళ్లవచ్చు.

అలాగే సారపాక కూడలి నుంచి ఇరవెండి మార్గంలో నాలుగు కిలోమీటర్ల దూరంలో మోతే గ్రామం వద్ద గోదావరి తీరానికి చేరుకొని పడవ ద్వారా దీవికి చేరుకోవచ్చు. కొంత ప్రయాణ కష్టమున్నా, స్వామి దర్శనం అనంతమైన మధురానుభూతిని మిగులుస్తుంది. గిరిజనుల విశ్వాసం, ప్రకృతి సౌందర్యం, గోదావరి మహిమాన్వితం అన్ని కలిసిన ఆధ్యాత్మిక క్షేత్రం మోతెగడ్డ. పరమేశ్వరుని అంశమైన వీరభద్రుడు ఇక్కడ భక్తుల కోరికలను తీర్చే దైవంగా, గిరిజనుల అల్లుడిగా సాక్షాత్కరిస్తున్నాడు. మహాశివరాత్రి సమీపిస్తున్న వేళ, ఈ దీవి మరోసారి భక్తి జ్వాలతో కళకళలాడేందుకు సిద్ధమవుతోంది.మహాశివరాత్రి రోజు వేలాదిమంది భక్తులు రావడం జరుగుతుంది.





# దేశవ్యాప్తా సమ్మె ఎల్ఐసి సిబ్బంది

## యూనియన్ తో సమస్యల పరిష్కారం కోసం నిరంతర చర్చలు కొనసాగించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:** దేశ వ్యాప్తంగా సమ్మె లో భాగంగా గురువారం ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, జనగామ యూనిట్ ఆధ్వర్యంలో ఒక రోజు సమ్మె నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన దూర్మార్గమైన లేబర్ కోడ్ లను నిరసిస్తూ, భీమారంగంలో 100% ఎఫ్,డి,ఐ ని, ప్రభుత్వ భీమారంగ డిజిఇన్వెస్ట్మెంట్ ను, సాధారణ భీమా సంస్థల ప్రైవేట్ కరణను యాజమాన్య ఏకపక్ష



వైఖరిని వ్యతిరేకిస్తూ నినాదలు చేశారు.

అలాగే క్లాస్ 3,4 క్యాడార్లో నియామకాలను, అందరికి1995 పెన్షన్ స్కీంకు పెన్షన్అప్డేషన్ ను, అపరిక్షకృత సమస్యల పరిష్కారాన్ని యూనియన్ తో క్రమం తప్పని చర్చలను చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐ,సి,ఈయు జనగామ యూనిట్ అధ్యక్షులు చిక్కుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి జూపాక రత్నప్రణయ్, సీనియర్ ఉద్యోగులు గట్టు అమర్నాథ్, భైరగోని శ్రీనివాస్, బుచ్చిరెడ్డి కోశాధికారి శేషాద్రి కోమల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ గిరిజన పాఠశాలకు ఉపాధ్యాయుని నియామకం

## గ్రామ సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామంలోని గిరిజన పాఠశాలకు ఉపాధ్యాయుడి నియమించినట్లు గ్రామ సర్పంచ్ కాట్రాజ్ శ్రీశైలం తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు గత కొంతకాలంగా ఉపాధ్యాయుడు లేకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం ద్వారా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఐటిడిఏ ద్వారా ఉపాధ్యాయులు నియమించారు. ఒక పత్రం సర్పంచ్ శ్రీశైలం అందుకని ఉపాధ్యాయులుగా చేరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయికి ముగ్గురు క్రీడాకారులు

## విద్యార్థులను అభినందించిన

## గ్రామ సర్పంచ్ బెట్టరీ రేణుక నాగరాజ్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున సీఎం కప్ రాష్ట్రస్థాయికి ముగ్గురు క్రీడాకారులు హేమలత తులసి ముజాహిద్ దీని సందర్భంగా పెద్దకొత్తపల్లి గ్రామ సర్పంచ్ బెట్టరీ రేణుక నాగరాజ్ పెద్దకొత్తపల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సభ్యులు అందరూ కలిసి క్రీడాకారులను సన్మానించడం జరిగింది గ్రామ సర్పంచ్ రేణుక నాగరాజ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా రోజు వ్యాయామం ఆటలు ఆడడం ద్వారా మంచి ఆరోగ్యం వస్తుందని క్రీడాకారులు ఉన్నత స్థాయికి మండల జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి ఎంపిక కావాలని కి గ్రామానికి తల్లిదంద్రులకుమంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు

# గర్భకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా పశువైద్యాధికారి జ్ఞానశేఖర్





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** పశువులు, దూడలలో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు వైద్యాధికారి జ్ఞానశేఖర్ యజమానులకు,రైతులకు సూచించారు. మండలంలోని మాడాపూర్లో గోపాలమిత్ర ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శిబిరంలో 42 పశువులకు గర్భకోశ,ఎదకురాని వాటికి చికిత్సలు మరో 27 దూడలకు నట్టల నివారణ మందులను వేశారు.కార్యక్రమంలో పశు వైద్యాధికారులు ప్రియాంక, అనిల్, కల్యాణబాబు, సర్పంచు ఆంగోతుశేఖర్, ఉప సర్పంచు సావేరాబేగం, గోపాలమిత్ర సూపర్వైజర్ మురళీధర్ రెడ్డి, సిబ్బంది శ్రీనివాసులు, సమీర పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రిటైర్డ్ హెచ్ఎం తలసాని వెంకట చల్మా రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామం లో వారం రోజుల క్రితం ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన రంజన్ బీ కుటుంబాన్ని పరామర్శిస్తూ వెంకట చల్మా రెడ్డి తలసాని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 4,000 /- వేల రూపాయలు మరియు 25 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పర్వత్ రెడ్డి, సికిందర్, మాజీ వార్డు సభ్యులు అదిరాల వెంకటయ్య, తాండ్ర వెంకటయ్య బాలకృష్ణ గౌడ్,రామచంద్రయ్యా గౌడ్, ఖాజామైనోద్దీన్,వజ్ర లింగం,పోలే రవి, డీలర్ రవి, చెన్నయ్యా,చెన్న కృష్ణ,కిరణ్, హరికృష్ణ,శివ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి మంత్రివర్యులుతో అప్పాయిపల్లి గ్రామ సర్పంచి భర్త కాంగ్రెస్ పార్టీ కృష్ణ



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి :** అచంపేట్ లో పలు అభివృద్ధి కార్యక్రమం లో క్యాంపు ఆఫీస్ లో రాష్ట్ర పశు పాడిపరిశ్రమ క్రీడా యువజన మాత్యులు వాకిటి శ్రీహరి మంత్రివర్యులు తో మన స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అప్పాయిపల్లి గ్రామ సర్పంచి భర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ ను పరిచయం చేసిన సందర్బంగా ఎమ్మెల్యే కి నా కృతజ్ఞతలు తెలియజేశారు

## కీర్తిశేషులు మాజీ సర్పంచ్ ఏదుల బచ్చన్న గౌడ్ కి పూలమాలవేసి నివాళులుర్పించిన పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**కొల్లాపూర్ అక్షిత ప్రతినిధి:** పెద్ద కొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామా మాజీ సర్పంచ్ కీర్తిశేషులు ఎదుల బచ్చన్న గౌడ్ హైదరాబాద్ లొ గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. వారి మరణ వార్త తెలుసుకున్న పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వారి గ్రామనికి వెళ్లి వారి బోతికాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారితో పాటుగా పెద్దకొత్తపల్లి మండలం మార్కెట్ చైర్మన్ దండు నరసింహ. యాపట్ల సర్పంచ్ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ వి. సత్యం, పగడాల చిన్నయ్య, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ డీ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ డి రవికుమార్, కాంగ్రేస్ నాయకులూ గుమ్మకొండ రమేష్ తదిరులు పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఏజెన్సీలో ఆగని “అక్రమ ఫైనాన్స్ దందా” !

**నూటికి పది వడ్డీతో సామాన్యులపై దోపిడీ**

**పేదలపై వడ్డీ వ్యాపారుల ఆర్థిక దాడి**

**ఏజెన్సీ ప్రాంతంలో చిట్టీ రోజువారీ ఫైనాన్స్ దందా**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి:** ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో అక్రమ ఫైనాన్స్ , వడ్డీ వ్యాపారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా కొంతమంది ప్రభావశీలులు అనధికారికంగా ఫైనాన్స్ వ్యాపారాలను నిర్వహిస్తూ సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని ఆమె ఆరోపించారు.సరోజ మాట్లాడుతూ, మణుగూరు పట్టణంలోనే కోట్ల రూపాయల విలువైన అక్రమ చిట్టీలు నడుస్తున్నాయని తెలిపారు. నూటికి ఆరు రూపాయల నుండి పది రూపాయల వరకు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని, దీంతో మధ్యతరగతి మరియు పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.గ్రామాల నుంచి పట్టణాల వరకు అక్రమ ఫైనాన్స్ దందా విస్తరించిందని, ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు రోజువారీ, వారంవారీ, వంద రోజుల ఫైనాన్స్ పేర్లతో అధిక వడ్డీ వ్యవస్థలను కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని ఈ వడ్డీ వ్యాపారులు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నారని మండిపడ్డారు.ఏజెన్సీ ప్రాంతంలో సాగుతున్న అక్రమ ఫైనాన్స్, చిట్టీ మరియు వడ్డీ వ్యాపారాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సరోజ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, డేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్**






**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశానుసారం గురువారం నాడు శాసన్ పల్లి గ్రామము నారాయణపేట మండలంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి న్యాయ విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్ , అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. సురేష్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వాల నుండి లభించే ప్రోత్సాహకాలు, విధానాల గురించి వివరించారు, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని రైతులకు తెలిపారు. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిదనీ. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. ప్రజలు వీటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందగలుగుతారని తెలిపారు. డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్సకు బానిసలైన వారు కేవలం నేరస్తులు కాదు, వారు బాధితులు వారికి చట్టపరమైన సలహాలు, ఉచిత న్యాయ సహాయం (ఈతీవవ ఒవణజీశ్రీ ంతిట) వాటి గురించి సలహాలు వివరించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందవచ్చునని, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బాలకార్మిక వ్యవస్థ రూపుమాపడానికి కృషిచేయాలని, 18 సంవత్సరాలు పూర్తికాకముందే పెళ్లిళ్లు చేయరాదనీ, బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలనీ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో భాను శంకర్ (పంచాయతి సెక్రటరీ), కే. లింగప్ప ఉప సర్పంచ్ , మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫోటోలోని చిన్నారులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి





**వరంగల్ అక్షిత బ్యూరో:** గత నెల జనవరి మాసంలో కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో చిన్నారులను అపహరించి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీసులు సంయుక్తం అరెస్టు చేసి నిందితుల నుండి అపహరణకు గురైన చిన్నారులను రక్షించడం జరిగిందనీ రక్షించబడిన కొందరు చిన్నారులను వారి తల్లిదండ్రులను గుర్తించి అప్పగించడమైనది.

అపరహణకు గురై రక్షించబడిన పై ఫోటోలోని మరో ముగ్గురు చిన్నారులు ప్రస్తుతం శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో వున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో ఫోటోలోని చిన్నారులలో ఒకరైన 6 సంవత్సరాల వయస్సు బాబు 2023, అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నుండి నిందితులు అపహరించినట్లుగా వెల్లడించారు. మరో ఏడు మాసాల పాపను 2025, ఆక్టోబర్ లో మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల నుండి, అలాగే మరో 5మాసాల పాపను నిందితులు రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల నుండి అపరిహరించినట్లుగా పోలీసుల విచారణలో తెలియజేసారు.

ఈ ముగ్గురు చిన్నారులను ఎవరైన గుర్తించిట్లుయితే కాజీపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సెల్ నంబర్ 8712685122 సంప్రదించి, తగిన రుజువులు చూపించిన రక్తసంబంధీకులకు చిన్నారులను అప్పగించబడుతుందని కాజీపేట ఇన్స్‌స్పెక్టర్ తెలియజేసారు.

# కార్పొరేట్లకు తొత్తుగా మోడీ

## లేబర్ కోడ్ లు కార్మిక వర్గంపై వ్రేలాడుతున్నా ఉరి త్రాళ్ళు వాటిని వెంటనే రద్దు చేయాలి




**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** కేంద్ర కార్మిక సంఘాలు,రైతు వ్యవసాయ కార్మిక సంఘాల,సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో వందలాదిమంది మున్సిపల్ పార్క్ దగ్గర సభ జరుపుకొని మహా ర్యాలీగా వీర సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా కు చేరుకోని అక్కడ జరిగిన నిరసన సభ లో ×సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామి రెడ్డి మాస్ లైన్ జిల్లా నాయకులు కాశీనాథ్ సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్, టి.యు.సి.ఐ. జిల్లా కార్యదర్శి రాము ప్రసంగించారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం అత్యంత ప్రమాదకరమైన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక వర్గంపై యుద్ధం చేస్తుందని,మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని దివాలా తీయించడానికి,కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి,ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించడానికి, బ్యాంకులను కుదించడం, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ బహుళ జాతి కంపెనీలను ఆహ్వానించి దేశ సంపాదన మొత్తం విదేశాలకు కట్టబెట్టడానికి, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాడని, ఎనిమిది గంటల పనిని పెంచడం,కనీస వేతనాలు లేకుండా యాజమాన్యాలు మోసం చేయడానికి,సంఘం పెట్టుకునే హక్కులు,పోరాడే హక్కులు,భేరసారాల హక్కులు హరిస్తున్నాడని, బ్రిటిష్ వాడిచ్చిన సమ్మె హక్కు, సంఘం పెట్టుకునే హక్కును కూడా కాలరాయడాన్ని,ఉద్యోగ కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

ఈ సమ్మె దేశభక్తి పూరితమైన సమ్మె అని కొనియాడారు. దేశ వ్యాప్తంగ సమ్మెలో 40కోట్ల మంది కష్టజీవులు పాల్గొన్నారని,జిల్లాలో పలు పరిశ్రమలు బ్యాంకులు షాపింగ్ మాల్లు ఇతర వాణిజ్య సంస్థలు మూతపడ్డాయని సుమారు 50 కోట్ల రూపాయలు నష్టపోయారని, పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు,విదేశీ బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా లేబర్ కోడ్లు తెచ్చాడని,మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 14 గంటలు పని బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెచ్చాడని,సంఘం లేకుండా చేయడము,పోరాడే హక్కులు నిర్వీర్య పరచడము,పీఎఫ్, ఈఎస్ఐ,బోనసు, గ్రాటిటీ,పెన్షన్లపై దాడి చేయడము అత్యంత దుర్మార్గం అన్నారు.18000 వేలు వేతనం పొందే వారిని కార్మికుడుగా గుర్తించకుండా, సూపర్వైజర్ గా అర్థం మార్చాడని,దీనిని తీవ్రంగా ఖండించారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ యాదగిరి రైతుసంఘాల జిల్లా జర్య దర్శులు అంజిలయ్య గౌడ్,ప్రశాంత్,పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ..ఇన్సూరెన్స్ రంగనీల్లో,బ్యాంకు రనీగనీ ల్లో ప్రైవేటు బ్యాంకులు,ప్రైవేట్ భీమా కంపెనీలను విస్తృతంగా ప్రవేశపెట్టాడని, మరోవైపున ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తూ నిర్వీర్య పరుస్తున్నారని, ఎల్ఐసి,పోస్టల్ టెలికం,రైల్వే విద్యుత్తు,బొగ్గు చబురు, విమానయానం తదితర వాటిల్లో ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్నదని వారు తీవ్రంగా మోడీ గవర్నమెంట్ ను విమర్శించారు .

మోడీ గో బ్యాక్ ,బిజెపి డౌన్ డౌన్ ,బిజెపి పాలసీలు వెనక్కి తీసుకోవాలనీ,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని విబిజి రాంజీ చట్టాన్ని ప్రసాదించాలని విత్తన సవరణ బిల్లును వెనకి తీసుకోవాలని ఇన్సూరెన్స్ లో విదేశీ పెట్టబడులను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్‌రాజ్ టియుసిఐ జిల్లా నాయకులు బి నరసింహ అధ్యక్షత వహించగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ కార్యదర్శి శివకుమారి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి కార్యదర్శి అనురాధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్,సి ఐ ట్.యు.జిల్లా ఉపాధ్యక్షులు జోషి, చేపల సంఘం డైరెక్టర్ పుంజనూరు ఆంజనేయులు,విఓఎ. సంఘం జిల్లా అధ్యక్షులు భీమేష్ ,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం ప్రసాద్,గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు లక్ష్మణ్ నర్సింహ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు చెన్నప్ప మాట్లాడారు వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కాశప్ప ఎస్.ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పవన్ మద్దతు తెలిపి మాట్లాడారు.

అంగన్‌వాడీ,ఆశా,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, గ్రామ పంచాయతీ, మునిసిపల్ కార్మికులు,భవన నిర్మాణ,మిషన్ భగీరథ కార్మికులు,మధ్యాహ్న బోజన కార్మికులు,వివో ఎ, మెప్మా ఆర్పీలు,తదితరులు1200 మంది పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న మోడీ

## రామన్నపేటలో సార్వత్రిక సమ్మె విజయవంతం




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** దేశ భవిష్యత్తును అమరిక,ఆదాని, అంబానీకి తాకట్టు పెడుతూ కార్మిక,కర్షకుల భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలను కార్మిక లోకమంతా ఎండగట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవాళంభించే ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో సిఐటియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మె విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా అనేక రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని అనంతరం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో కార్పొరేట్లకు విదేశీ పెట్టుబడులకు తివాలు పరుస్తూ కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఎండ్లకిండ్లుగా స్కీమ్ వర్కర్లు వెట్టిచాకిరి చేస్తున్న ఎటూ కానీ జీతాలతో కాలం ఎల్లదీస్తున్నారన్నారు. ఎప్స్టిన్ ఫైల్ బహిర్గతం అవుతుందనే భయంతో మోడీ అమెరికాతో రహస్య వాణిజ్య ఒప్పందం పెట్టుకున్నాడని ఈ ఒప్పందంతో దేశీయ వ్యవసాయ రంగం నిర్వీర్యం అవుతుందని అన్నారు. పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్లు గా మార్చి కార్మికుల శ్రమను దోచుకుంటుందని విమర్శించారు. ఉపాధిహామీ చట్టాన్ని తుంగలో తొక్కి విబీజీరామ్ జి పేరుతో కొత్త నాటకం ఆడుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అలంబించే ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రజలంతా రోడ్ల మీదకు వచ్చి సార్వత్రిక సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా పోరాటాలు ఉదృతం అవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి, ఎంపీ ఆర్డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, వ్యాకాస జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య, అంగన్వాడి వర్కర్స్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, సిఐటియు నాయకులు గాదె కృష్ణ,గాదె ఎల్లయ్య, మునికుంట్ల లెనిన్, బుడ్డా ప్రసాద్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు శానగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, మెట్టు శ్రవణ్ కుమార్, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, మొటే అంజయ్య, చిట్టి మల్ల శేఖర్, మేడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీశక్తి మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ కిషన్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిది:** తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో శ్రీ శక్తి మహిళా భవనానికి స్థానిక సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య (కిషన్) గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ,మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి ,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, గారుల ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తుందని చెప్పారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను మహిళా సంఘాలు వినియోగించుకొని అన్నారు సంఘాలు అభివృద్ధి చెందాలని కో రారు. మహిళలు తమ సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రభుత్వం తాటిపాముల గ్రామానికి సంఘ బంధం 1 సంఘ బంధం 2 భవనాలు మంజూరు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోనాసి ఎల్లమ్మ సోమయ్య, పంచాయతి రాజ్ ఏ ఈ మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, సంఘ బంధం అధ్యక్షురాలు తాటిపాముల కవిత కార్యదర్శి కోల జ్యోతి కోశాధికారి అంజమ్మ, నాయకురాళ్ళు ఎస్.కె. రజియా, గ్రామ పెద్దలు పాలబిందెల లక్ష్మయ్య, పి.యాదగిరి, ఎర్ర యాదగిరి, సుదర్శన్, కిష్టయ్య, వివోఏ మల్లేష్, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు మహిళా సంఘం నాయకురాళ్ళు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి : జిపి వర్కర్స్ యూనియన్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు షేక్ సుభాని కోరారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ సంఘమైన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నడిగూడెం బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఎంపీఓ విజయ కుమారికి వినతి పత్రం అందజేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల ర్యాలీకి సిపిఎం పార్టీ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిపి వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు సుభాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ఈ కోడ్ వల్ల కార్మికులపై పనిభారం అధికమైతుందని అదేవిధంగా కార్మికులకి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం కూడా లేదని, కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే దహన సంస్కారాలకి 20 వేల రూపాయలు తక్షణ సహాయం కింద ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న గ్రామ పంచాయతీ వర్కర్లు నందిపాటి వెంకన్న, చిమట నాగరాజు,రాజుల రామయ్య,చాపల వెంకన్న, ప్రమోదు, మధుసూదన్,శీను ఎర్రన్న,వీరస్వామి, సక్కుబాయమ్మ, వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిరోజీ మృతి పట్ల పలువురు సంతాపం...



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల పరిధి మర్రి కుంట తండా గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్రికుంట తండ గ్రామం లో 1932 సంవత్సరం లో పుట్టిన నాయకుడు నాడు నుంచి నేడు వరకు తండ ప్రజల గౌరవం కాపాడుతూ నాయకత్వం వహించి కాంగ్రెస్ పార్టీ జండా పట్టుకొని గొప్ప విజయాలను అందించిన కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని ×బానోతు పిరోజీ నాయక్× అనారోగ్యం తో బుధువారం రోజు సాయంత్రం తుది శ్వాస విడిచారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతునీ మనసారా కోరుకుంటు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపిటిసి ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రోజా లక్ష్మణ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, ఉప సర్పంచ్ సంధ్య శ్రీను, మండల నాయకులు సిద్ధి సముద్రం గ్రామ సర్పంచ్ రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ గూగులోతు భాస్కర్ నాయక్, గుగులోతు హిరు నాయక్, బానోతు కిష్టు నాయక్, సంత్ సేవాలాల్ మహారాజ్ మండల కమిటీ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, సోమని నాయక్,కిషన్, బోడియా, బాలు, రాజా, శంకర్, రవి, రాందన్, సోమ్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపద పెట్టుబడిదారుల వశం

### సిఐటియు జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** కేంద్రంలో నున్న మోడీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులైన అదానీ, అంబానీలకు అప్పజెప్పనున్నట్లు సిఐటియు జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక రైల్వే, ఎల్ఐసి, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో లావాదేవీలు పూర్తిగా స్తంభించిపోయాయన్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్లో కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల ఉద్దేశించి అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని చేసే విధానాలకు మోడీ ప్రభుత్వం చట్టాల అమలు చేస్తుందని ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానమని దీన్ని వెనక్కి కొట్టాలన్నారు. అదేవిధంగా కార్మికులను తొలగించే హక్కును కూడా యజమాన్యాలకి కట్టబెట్టారని దుర్మార్గ చర్యని దీన్ని వెనక్కి కొట్టాలని అధి కేవలం పోరాటాల వల్లే సాధ్యమవుతుందన్నారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నల్ల చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని సహించరానిదని అన్నారు. సంపదకు మూలమైన కార్మికులు రైతుల పొట్టగొట్టే విదానాలను ఆవలంబిస్తున్నారన్నారు. కార్యక్రమాలు సిఐటియు నాయకులు గౌత్రమెడ్డి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు మంగారెడ్డి, రైల్వే హమాలి సంఘం నాయకులు రెడ్యానాయక్, బధ్యనాయక్ ఎల్ఐసి నాయకులు బాలస్వామి రవీందర్లు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల రక్షణకై క్షేత్రస్థాయి నుండి ఉద్యమం ఉధృతం చేద్దాం

### సిఐటియు రాష్ట్ర నాయకుడు కూరపాటి రమేష్



**కల్వకుర్తి డివిజన్ అక్షిత ప్రతినిధి:** కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడు ల రద్దుకై కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాపిత సమ్మెకు పిలుపు ఇవ్వడంతో కల్వకుర్తిలో సిఐటియు అనుబంధ సంఘాలు అయినటువంటి అంగన్వాడీ ఆశ మధ్యాహ్న భోజన పథకం గ్రామపంచాయతీ ,మునిసిపల్, భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ, ఆర్టీసీ ,ఎల్ఐసి, వివిధ సంఘాల కు చెందిన ఉద్యోగులు కార్మికులు ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన సభ నిర్వహించటం జరిగినది. ఈ సభలో సిఐటియు రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడుల లోను రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం 2025, మరియు విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు లో భాగంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మొత్తం సమ్మె సందర్భంగా సభలు ర్యాలీలు అవకాశం జరుపుతున్నారని రాష్ట్రంలోని కార్మికులు ఉద్యోగులు,ప్రజలు ప్రజాతంత్ర వాదులు

ప్రజా సంఘాలు ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడుల అమలతో 40 కోట్ల అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులు వారి కుటుంబాలు చితికి పోయేలా కార్పోరేట్లు లాభాలు పోగేసుకోవడానికి మార్గం సుగమం చేసిందని కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలో లేని కార్మిక చట్టాలను నియంతత్వ దౌర్జన్య పూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని మార్చి వేసిందని ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అని అన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ సిఫారసులను కూడా తీసిపారేశారని, లేబర్ కోడులతో కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, నిరసనలు తెలియజేసే హక్కులపై ఉక్కు పాదం మోపారని ఉద్యోగ భద్రత పట్ల యాజమాన్యలకు ఉన్న అన్ని బాధ్యతలు తొలగించారని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని లేబర్ కోడుల ను రద్దయ్యే వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సమ్మె సందర్భంగా జరిగినటువంటి నిరసనసభలో కూరపాటి రమేష్ గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్రెడ్డి ఎల్ఐసి ఐసియు కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణాచారి నగేష్ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, అమాలి సివిల్ సప్లై యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. బాలయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు బాలోత్సవాల కమిటీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వసంత ,స్వప్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి శాంతమ్మ ,నాయకురాలు నిర్మ,ల అన్నపూర్ణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పరశు రాములు ,కల్వకుర్తి మండల అధ్యక్షులు అధ్యక్షుడు శంకర్ సిఐటియు జిల్లా నాయకులు శివరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శోభా పద్మ నాయకురాలు జానకమ్మ జయమ్మ పెన్షనర్స్ సంఘం రాష్ట్ర నాయకులు ఆంజనేయ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ గౌరవ అధ్యక్షులు బొల్లె జగన్ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి కమిటీ అధ్యక్షులు శ్రీశైలం మరియు రమేష్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామార్జున్ సిఐటి నాయకులు సిద్దయ్య రాజు యాదయ్య పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా

# వ్యవసాయ మార్కెట్ ముందు నిరసన

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిది:** నరేంద్ర మోడీ తెచ్చిన 4, లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా ఈరోజు జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ ముందు నిరసన కార్యక్రమం సిపిఐ, సిపిఐ ఎంఎల్,న్యూడెమోక్రసి, సిపిఎం , ఎం సి పి ఐ యు , పార్టీల ఆధ్వర్యంలో చెప్పట్టడం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు ఎల్లంల యాదగిరి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకుడు పోలెబోయిన కిరణ్, సిపిఎం మండలం నాయకులు వనం సోమయ్య, ఎం సి పి ఐ యు నియోజకవర్గం ఇంచార్జి నలుగురి రమేష్ లు మాట్లాడుతూ కార్మిక హక్కులను ఉద్యోగ భద్రతను హరించే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు. కార్పొరేట్లకు దేశ పారిశ్రామిక రంగాన్ని కట్టబెట్టడానికి అడ్డంకిగా ఉన్నాయని , కార్పొరేట్ల ప్రయోజనాలు నెరవేర్చాలంటే 29 చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి అమలు చేయుటకు పూనుకున్నది. ఇప్పటికే దేశంలోని పారిశ్రామిక రంగం పూర్తిగా ప్రైవేటు, కార్పొరేటు,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ గుప్పెట్లోకి వెళ్లిపోయిందని అన్నారు. దేశ ప్రజలు కార్మికులు రైతుల కంటే కూడా కార్పొరేట్, అమెరికా సామ్రాజ్యవాద అనుకూల విధానాలే నరేంద్ర మోడీ దేశభక్తిగా భావిస్తున్నారని ధ్వజమెత్తాయి. అమెరికాతో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్ (తాత్కాలిక



వ్యాపార ఒప్పందం) మోడీ చేసుకున్నారని అన్నారు. వ్యాపార ఒప్పందం వలన చౌకగా దొరికే రష్యా చమురు కంటే, తాను ఆక్రమించుకున్న వెనిజులా నుంచి అధిక ధరకు తమరు దిగుమతి చేసుకునే ఒప్పందం, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు రేపు భారతదేశ ప్రజలకు విపరీతధరల భారాన్ని మోపనున్నాయని ఈ అధిక ధరల భారం ఇప్పటికే సామాన్య మధ్యతరగతి ఉద్యోగుల పై పడుతుంది అని అన్నారు. నరేంద్ర మోడీ కార్మిక ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలను తరిమికొట్టడానికి ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని కార్మికులు ప్రజలు రైతాంగం పోరాడి నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోడ్ లను, అమెరికాతో చేసుకున్న వ్యాపార ఒప్పందాన్ని రద్దు చేసుకునే వరకు పోరాడాలని కార్మికులకు, కర్షకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు,

సమ్మెలో పాల్గొన్న కార్మికులకు విప్లవ జె? జే? లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్డి పైహద్, పట్టణ కార్యదర్శి రావుల పురుషోత్తం, అంజయ్య,అంత్తయ్య, యానాల నాగిరెడ్డి, సోమయ్య, వెంకన్న, సోమక్క, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రంల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు**

**ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**



నారాయణ పేట,అక్షిత ప్రతినిధి: నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, పాతశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపు సందర్భంగా నాలుగు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా




ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

స్ట్రాంగ్ రూమ్ వద్ద,సిసి కెమెరాలు, ఆర్మ్డ్ పోలీస్, సివిల్ పోలీసులతో మూడంచల భద్రత ఏర్పాటు చేసి, ప్రవేశ?నిష్క్రమణ మార్గాల వద్ద సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

అభ్యర్థులు,వారి ఏజెంట్లు మరియు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలు పార్క్ చేయాలని సూచించారు.కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్(144) సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలేవరు గుంపులు గుంపులుగా ఉండరాదని గెలిచిన వారికి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు అని మోడల్ కండక్ట్ కోడ్ అయిపోయిన తర్వాత పోలీసుల పర్మిషన్ తీసుకొని విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు ,,అభ్యర్థుల ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు, మీడియా పాయింట్,మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా,సజావుగా జరిగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 550 మంది పోలీసులతో నాల్లు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రజలు, అభ్యర్థులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కార్పొరేట్లకు దాసోహమైన మోడీ ప్రభుత్వం: నాయకుల విమర్శలు

**భైంసాలో సార్వత్రిక సమ్మె సభ నిర్వహణ**




నిర్మల్/భైంసా, అక్షిత బ్యూరో. ఫిబ్రవరి 12: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను పక్కనబెట్టి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తోందని వివిధ కార్మిక, రైతు సంఘాల నాయకులు విమర్శించారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా, సీఐ టీయూల ఆధ్వర్యంలో భైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సార్వత్రిక సమ్మె సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎం) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే. రాజు, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ఏం. బక్కన్న, జిల్లా కార్యదర్శి రామ్ లక్ష్మణ్, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి ఎం. హరిత, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు ఇప్ప లక్ష్మణ్ తదితరులు మాట్లాడారు.



వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను రూపొందిస్తోందని, ఎన్నో సంవత్సరాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇప్పటికే తక్కువ జీతభత్యాలతో ఇబ్బందులు పడుతున్న కార్మికులపై ఈ కోడ్‌ల ద్వారా మరింత భారం మోపుతున్నారని అన్నారు.

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్రలో భాగంగా విత్తన చట్టం, విద్యుత్ చట్టం వంటి నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు భారత చిన్న, సన్నకారు రైతాంగానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, ఇది అంతర్జాతీయ కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. కార్మిక?కర్షక లోకం ఏకమై ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమానికి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ మద్దతు తెలిపారు. అలాగే ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గంగాధర్, దీనాజీ, ఏఐకేఎస్ నాయకులు ముత్తన్న, టీయూసీఐ నాయకురాలు గోదావరి, ఏఐటీయూసీ నాయకులు దేవిదాస్, రాములు, శంకర్, అనురాధ, నరేష్, నరేందర్, మధుకర్, గంగాధర్, రమేష్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలకు.. బోగారం సర్పంచ్‌కు ఆహ్వాన పత్రిక

**బోగారం సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ ఉత్సవ కమిటీ**



రామన్నపేట అక్షిత ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో శివరాత్రి పురస్కరించుకుని నిర్వహించనున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మల్లన్న గుట్టపై నిర్వహించే ఉత్సవాలకు మైక్ సెట్ ఏర్పాటు చేసి సహకారం అందించిన బోగారం సర్పంచ్ కూనూరి సాయికుమార్ గౌడ్‌కు ఉత్సవ కమిటీ ప్రత్యేకంగా ఆహ్వాన పత్రిక అందజేసింది.గురువారం ఉత్సవ కమిటీ చైర్మన్ చల్ల నరసింహ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేస్తూ, బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని పుణ్యఫలాలు పొందాలని కోరారు.ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు గ్రామ ప్రజల సహకారం విశేషంగా ఉందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆగు చిన్న లింగస్వామి, నాయకులు కొండ మల్లయ్య, కూనూరి రాజు, బైకాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపుకు అంతా సిద్ధం

**ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**అలియాబాద్ మున్సిపాలిటీకి శ్రీ టి చైతన్య హై స్కూల్‌లో ఓట్ల లెక్కింపు**

**మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో ఓట్ల లెక్కింపు**

**ఎల్లంపేట్ మున్సిపాలిటీకి బైబిల్ కాలేజీ లలో ఓట్ల లెక్కింపు**





మేడ్చల్, అక్షిత ప్రతినిధి: మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లోని మూడు మున్సిపాలిటీ లకు ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభం కానుందని కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఓట్ల లెక్కింపు సెంటర్లను గురువారం జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కోసం అలియాబాద్ మున్సిపాలిటీకి మజీద్ పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన ఓట్ల లెక్కింపు జగ్గన్ గూడా లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటీకి సంబంధించి ఓట్ల లెక్కింపు బైబిల్ కాలేజీ లలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 14 టేబుళ్లతో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఒక్కొక్క టేబుల్ కు ఒక సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లతో కలిపి మొత్తం 153 సిబ్బందితో ఉదయం 8 గంటల నుండి మొదలు పెట్టి ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రజల ప్రశాంతతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా, ముందస్తు భద్రతలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలలో 500 రేడియస్ లోపల ఐదుగురికి మించి గుమిగూడొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

## కట్కూరి పృథ్వీ, ప్రణతి దంపతులను వివాహ ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** హన్మకొండ జిల్లా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో మిత్రులు, కాంగ్రెస్ నాయకులు కట్కూరి స్వామి కుమారుడు కట్కూరి పృథ్వీ, ప్రణతిల వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించరు. ఈ శుభకార్యానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,జిల్లా యూత్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కట్కూరి స్వామి నేను ఒక తల్లి కడుపున పుట్టకపోయినా అన్నదమ్ముల్లా ఎంతో సన్నిహితంగా ఉంటాము. వారి కుటుంబంలో జరుగుతున్న ఈ శుభకార్యానికి హాజరుకావడం ఆనందంగా ఉంది. ఈ వివాహానికి విచ్చేసిన ప్రతి ఒక్కరూ నూతన వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు....

## మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కౌంటింగ్ హాలులోకి అనుమతించబడవు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ హాళ్లలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, కెమెరాలు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు, ఎవరూ ఈ నిబంధనలను ఉల్లంఘించరాదని ఆదేశించారు.భద్రతా తనిఖీలు నిర్వహించిన తర్వాత మాత్రమే లోనికి అనుమతిస్తామని చెప్పారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## గ్రామీణ వైద్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన దాసరి నరేష్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ గ్రామీణ వైద్యులు పుట్ట నరేష్ దశదిన కార్యక్రమానికి హాజరై 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉండమని తెలిపిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ జిల్లా అధ్యక్షులు మరీ నరేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్వెబి చారి వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కౌంటింగ్‌కు సకలం సన్నద్ధం





### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత


**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటుచేసిన ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా , కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, ఒక హాల్ లో 5 టేబుల్ ల చొప్పున 2 హాల్ లలో 10 టేబుల్స్ ఏర్పాటు చేసి 20 వార్డులను 2 రౌండ్ లలో ఓట్ల లెక్కింపు చేయడం జరుగుతుందని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీ కౌంటింగ్



కేంద్రాన్ని కాగజ్ నగర్ పట్టణంలోని డిఎవి పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, 30 వార్డులకు 2 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ సహాయకులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ చేపడుతున్నామని, కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది తమకు కేటాయించిన కౌంటింగ్ కేంద్రాలకు ఉదయం 6.30 గంటలకు చేరుకోవాలని, కౌంటింగ్ ప్రక్రియను పూర్తి బందోబస్తు మధ్య నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి

### నిర్మల్ పాలిటెక్నిక్ కాలేజీలో ఓట్ల లెక్కింపుకు ప్రత్యేక హాళ్లు సిద్ధం









**నిర్మల్ జిల్లా అక్షిత బ్యూరో:** ఫిబ్రవరి 12: రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలు?2026 సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలో ఓట్ల లెక్కింపునకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా పరిధిలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు వేర్వేరు కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

నిర్మల్ మున్సిపాలిటీ కౌంటింగ్ హాల్ పాలిటెక్నిక్ కాలేజీ మొదటి అంతస్తు ఎడమ వైపున ఏర్పాటు చేశారు.

మొదటి రౌండ్: వార్డు నంబర్లు 1, 3, 5, 7, 9, 11, 13, 15, 17

రెండో రౌండ్: వార్డు నంబర్లు 2, 4, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28, 30, 32, 34, 36, 38, 40, 42

తదుపరి దశలో: వార్డు నంబర్లు 19, 21, 23, 25, 27, 29, 31, 33, 35, 37, 39, 41 లెక్కింపు నిర్వహించనున్నారు.

భైంసా మున్సిపాలిటీ కౌంటింగ్ హాల్ పాలిటెక్నిక్ కాలేజీలో మొదటి అంతస్తు కుడి వైపున ఏర్పాటు చేశారు.

మొదటి రౌండ్: వార్డు నంబర్లు 1, 3, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25

రెండో రౌండ్: వార్డు నంబర్లు 2, 4, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26

ఖానాపూర్ మున్సిపాలిటీ కౌంటింగ్ హాల్ పాలిటెక్నిక్ కాలేజీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేశారు.

మొదటి రౌండ్: వార్డు నంబర్లు 1, 3, 5, 7, 9, 11

రెండో రౌండ్: వార్డు నంబర్లు 2, 4, 6, 8, 10, 12

జిల్లా ఎన్నికల అధికారుల ప్రకారం, ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు అభ్యర్థులు మరియు ఏజెంట్లకు అవసరమైన అనుమతులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## గీతంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు ఈనెల 18, 20 తేదీలలో రెండు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనుంది.సాంకేతిక నైపుణ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు,స్కాలర్ల పరిశోధనా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ (ఏఐ ఢ డీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18న 'అనిశ్చితిలో డేటా–ఆధారిత నిర్ణయం తీసుకోవడం'అనే అంశంపై డాక్టర్ బిస్మార్క్ సింగ్ ఆతిథ్య ఉపన్యాసం చేయనున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల విశ్లేషణాత్మక, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు.ఇందులో భాగంగా, మధ్యాహ్నం అధ్యాపకులు, పరిశోధనా స్కాలర్ల కోసం పరిశోధనపై చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నామని,వీటిని డాక్టర్ చంద్రశేఖర్ ఉద్దగిరి సమన్వయం చేస్తారని వెల్లడించారు.తన విద్యా కార్యక్రమాలను మరింత విస్తరిస్తూ,గీతం ఫిబ్రవరి 20, 21 తేదీలలో 'క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం'అనే అంశంపై రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఔషధ ఆవిష్కరణ,అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ,నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క వివిధ దశలలో డీవోఈ,గణాంక సాధనాల వినియోగంపై ఈ కార్యక్రమం దృష్టి పెడుతుందన్నారు.విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన పరస్పర చర్య, జ్ఞాన మార్పిడి కోసం ఒక క్రియాశీలక వేదికను అందించడం ఈ కార్యక్రమ లక్ష్యమని,దీనిని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా,పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను పెంపొందించడానికి,అంతర్ విభాగ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి గీతం హైదరాబాద్ తన నిబద్ధతను కొనసాగిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.